ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 04 మే, 2025 | పేజీలు : 08


# నీట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లాలో హాజరు కానున్న 3398 మంది అభ్యర్థులు :కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఈ నెల 4న జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 3398 మంది పరీక్షకు హాజరు కానున్నారని ఈ మేరకు నగరపాలక సంస్థ పరిధిలో డిచ్‌పల్లి, బోధన్‌లలో రెండు చొప్పున మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లా కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గోల్‌హనుమాన్ సమీపంలోని కస్బాగల్లీలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నాగారంలోని మైనార్టీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల, కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. బోధన్ పట్టణంలో రైల్వేగేట్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, డిచ్‌పల్లిలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిల్డింగ్ కంప్యూటర్ సైన్స్ అ ండ్ ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్‌లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రానికొక నోడల్ అధికారిని, పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి కనీసం అర గంట ముం దే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం ఐడీఓసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 9912192692, 9885975254 లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

### నిత్యావసర వస్తువులకు అనుగుణంగా

# హమాలీ కార్మికుల వేతనాలు లేవు

## సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిత్యవసర ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల వేతనాలు పెరగడం లేదని వీరికి జీవిత భీమా సౌకర్యం సంక్షేమ బోర్డు అసలే లేదని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. శనివారం ముస్తాబాద్ మండల భీముని మల్లారెడ్డిపేట సిపిఐ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతి సంవత్సరం సిపిఐ సభ్యత్వ నమోదు చేస్తూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ, మండల జిల్లా రాష్ట్ర స్థాయి మహాసభలను జరుపుకుని భవిష్యత్తులో బలమైన ప్రజా పోరాటాల నిర్మాణానికి భవిష్యత్తు కార్యక్రమాన్ని రుపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలో కన్వీనర్‌గా సుద్దాల, కో కన్వీనర్‌గా కే. రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 5000మంది హమాలీ కార్మికులు ఐకెపి కేంద్రాలలో పని చేస్తున్నారని, వీళ్లందరు నిరుపేదలే అన్నారు. తాడు మాములు ఇవ్వాలని అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికి హమాలీ కార్మికులకు తాడు మాములు ఇవ్వకుండా కొంతమంది కాంట్రాక్టర్లు ప్రభుత్వ అధికారుల అండదండలతో టెండర్లు వేసి హమాలీ కార్మికులను నిలువుదోపిడి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 12వ తేదినా సిపిఐ జిల్లా మహాసభలు తంగల్లపల్లిలో ఫ్రెండ్స్ క్లబ్‌లో జరగబోతున్నాయని ఈ మహా సభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. ఈ మహసభలకు కార్మికులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రవి, బాలరాజు, శంకర్, ఆనంద్, బాలరాజు, మల్లయ్య, కనుకయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు

# నాణ్యమైన యూనిఫామ్

## కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రానున్న విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న యూనిఫామ్ నాణ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తరువాయి 2లో



# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



## కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/నస్పూర్:** నస్పూర్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం నస్పూర్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవి విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థినులకు ఫైన్ ఆర్ట్స సంగీతం, నృత్యం, పెయింటింగ్, కంప్యూటర్ నైపుణ్యాలు బేసిక్ కోడింగ్ ), అకడమిక్, ఎన్‌రిచ్ మెంట్ (స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్) , శారీక అభివృద్ధికి సంబంధించిన ఆటలు, యోగా మొదలైనవి నేర్పించనున్నట్లు తెలిపారు. మొత్తం 200 మంది కేజిబివి విద్యార్థినులు ఈ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ ఈక్విటి కో ఆర్డినేటర్ యశోధర, ఎఫ్ఎఒ చౌదరి, క్వాలిటి కో ఆర్డినేటర్ రేణుక, నస్పూర్ మండల ఎంఇఒ, క్యాంప్ కో ఆర్డినేటర్ మౌనిక, క్యాంపు అసిస్టెంట్ కో ఆర్డినేటర్ స్వర్ణలత, రిసోర్స్ పర్సన్స్, కేజిబివి స్పెషల్ ఆఫీసర్, సిఆర్‌టిలు, నాన్ టిచింగ్ సిబ్బంది, బిఇటి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# 5 ఎలిగేడులో రెవెన్యూ సదస్సు



## పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 5 నుంచి మే 19 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపెల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రత్యేక అధికారిగా ఉంటూ పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 3 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీ లో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు.ఎలిగేడు తహసిల్దార్ ఎం.డి బషీరుద్దీన్ ఆధ్వర్యంలోని టీం 1 ఎలిగేడు గ్రామంలో మే 5,6 తేదీలలో, లాలపల్లి గ్రామంలో మే 7,8 తేదీలలో, నారాయణ పల్లి గ్రామంలో మే 9,12 తేదీలలో, శివ పల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.కలెక్టరేట్ సూపరింటెండెంట్ (తహసిల్దార్ క్యాడర్) బి.యక్కన్న ఆధ్వర్యంలో టీం2 బుర్హాన్ మియాపేట గ్రామంలో మే 5,6 తేదీలలో, నర్సాపూర్ గ్రామంలో మే 7,8 తేదీలలో, సుల్తాన్ పూర్ గ్రామంలో మే 9,12 తేదీలలో, లోకాపేట గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.కలెక్టరేట్ నాయబ్ తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో టీం3 దూళికట్ట గ్రామంలో మే 9,12 తేదీలలో, ర్యాకాదేవపల్లి గ్రామంలో మే 13,14 తేదీల లో , రాముల పల్లి గ్రామంలో మే 15,16 తేదీలలో తరువాయి 2లో

# పాలకుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

### తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లాలో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు, హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని కుర్మపల్లి, పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్‌గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలన్నారు. కేంద్రాల నుంచి రైస్ మిల్లుల వద్దకు ధాన్యం తరలింపుకై అవసరమైన మేర వాహనాలు, హమాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలన్నారు. కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు వంటి సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోళ్ల సమయంలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్ధేశించిన ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కలెక్టర్ వెంట పాలకుర్తి తహసీల్దారు జ్యోతి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## రెస్టారెంటు తనిఖీ, జరిమానా



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం పట్టణంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎఫ్‌సిఐ క్రాస్‌రోడ్‌లోని శాన్వి ఫ్యామిలి రెస్టారెంట్‌లో నాణ్యత లేని ఆహార పదార్థాలను గుర్తించారు. రెస్టారెంటు యాజమానికి రూ.10 వేలు జరిమానా విధించారు. చంద్రబాబుకాలనీలోని దేవేందర్ కిరాణ దుకాణంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారని గుర్తించి రూ.2 వేలు జరిమానా విధించినట్లు సానిటరీ ఇన్స్‌పెక్టర్ కిరణ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్‌లు తెలిపారు.

## చలి వేంద్రం ఏర్పాటు అభినందనీయం



**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రజల దాహార్తిని తీర్చడానికి సొంత డబ్బులు వెచ్చించి స్వచ్ఛందంగా చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని నందీ కూడలి చౌరస్తాలో ఆంగ్లో వేదిక్ పాఠశాల ప్రిన్సిపాల్ తోట శంకర్ తన దివంగత మాతృశ్రీ సుశీలమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రంను శనివారం విప్ లక్ష్మ ణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణానికి నిత్యం వందలాది మంది వస్తుంటారని, మండు వేసవిని దృష్టిలో పెట్టుకుని వారి దాహార్తి తీర్చేందుకు చల్లని మినరల్ వాటర్ అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు తోట శంకర్, పిసిసి సభ్యులు సంగనబట్ల దినేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మ ణ్, ఎస్. నరేందర్ పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ సమస్యలను తొలగిస్తాం

### ప్రభుత్వ విప్ లక్ష్మ ణ్ కుమార్



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌లో క్రయ విక్రయాలు లేకుండా నెలకొన్న సమస్యలను తొలగించి రైతులకు, వినియోగదారులకు త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని సమీకృత మార్కెట్‌ను శనివారం విప్ అడ్లూరి, మున్సిపల్ కమిషనర్, ప్రజా అరోగ్య శాఖ డీఈ, ఏఈ, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలకులు అనాలోచిత నిర్ణయాల కారణంగా మార్కెట్‌లో క్రయ విక్రయాలు జరగడం లేదని రైతులు, వ్యాపారులు ఆరు బయటే ఎండలో వానలో అమ్మకాలు జరుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రూ.లు 3 కోట్లతో షెడ్డు నిర్మాణం, రూ.లు 2కోట్లతో గద్దెల్ని నిర్మించామని గొప్పలు చెప్పుకున్న గత పాలకులు కనీసం స్థానిక ప్రజలు, వ్యాపారుల అభిప్రాయాలను తెలుసుకోవడంతో సమస్య ఏర్పడిందన్నారు. అమ్మకాలు జరిపేలా డిజైన్ చేయకపోవడంతో గద్దె నిరూపయోగంగా ఉన్నాయన్నారు. గద్దెల్ని తొలగించి వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా మున్సిపల్ కార్యదర్శితో మాట్లాడినట్లు త్వరలోనే వినియోగంలోకి తీసుకోస్తామని పేర్కొన్నారు. అదే విధంగా తలాపున గోదావరి నదీ నీళ్లు ఉన్నప్పటికి గత పాలకులు శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని తాను ఎమ్మెల్యేగా గెలిచాక త్రాగునీటి ఎద్దడి నివారణకు రూ.లు 2కోట్లకు పైగా ఎస్డీఎఫ్ నిధులు కేటాయించానన్నారు. మార్కెట్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అమృత్ పథకం నీటి ట్యాంక్ వచ్చే వేసవి నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, డీఈ వరుణ్, ఏఈ అనిల్, నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై అపోహలతో పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు బొంతల కళ్యాణ్ అన్నారు. అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణలు చేపడితే ఈ విషయంలో కొంత మంది పనిగట్టుకుని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తూ పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వాపోయారు. శనివారం మానకొండూర్ బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని వక్ఫ్‌బోర్డుతో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడడం లేదన్నారు. అందుకే సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. దేశంలో డిఫెన్స్‌కు 18 లక్షల ఎకరాలు, రైల్వేకు 12 లక్షల ఎకరాలు, వక్ఫ్‌కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లోల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్ఫ్‌బోర్డు లక్షల కోట్ల ఆస్తి, సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2014లలో దేశానికి ప్రదానులుగా పని చేసిన నెహ్రూ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు వక్ఫ్‌కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి, మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును సైతం ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్ఫ్‌కి సర్వ హక్కులు దారపోయడం శాపంగా మారాయన్నారు. రిజిస్ట్రేషన యాక్టు ప్రకారం భూముల క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్‌లు చట్టబద్ధంగా జరగాల చట్టం ఉంటే వక్ఫ్‌కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని, సవరణ చట్టం ద్వారా అనేక లాభాలున్నాయని పేర్కొన్నారు. అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు పారదర్శకత, డిజిటలైజేషన్, అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యలతో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణలు చేపట్టిందన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాలకు విద్యార్థులకు ఆహ్వానం

### మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ అజిత్ కౌర్



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల పరిధిలోని ములకనూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఆంగ్ల మాద్యమం ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు ప్రిన్సిపల్ అజిత్ కౌర్ తెలిపారు. 2025 26 విద్యాసంవత్సరానికి ఎస్సెస్సీ ఉత్తీర్ణులైన విధ్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సీఈసి గ్రూపులలో ప్రతి గ్రూపుకు 40 సీట్లు ఉంటాయని తెలిపారు. ప్రవేశాలకు ఆన్‌లైన్ ధరఖాస్తుల స్వీకరణ తేదీలు ఈ నెల 5 నుంచి 20 వరకు గడువు ఉంటుందని తెలిపారు. తమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం, విధ్యార్థుల మంచి భవిష్యత్తును నిర్మించడంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించారు. ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ అయినటువంటి అక్రూంట్ ఐటి సొల్యూషన్స్ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులు సుమారు 150 మంది హాజరయ్యారు. అందులో 45 మంది విద్యార్థులు రాత పరీక్షలో సెలెక్ట్ అయ్యారు. వీరికి సోమవారం నాడు టెక్నికల్ రౌండ్ నిర్వహించి ఎంపిక చేసుకుంటామని కంపెనీ వారు తెలియజేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ అక్రూంట్ ఐటీ సొల్యూషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీలగిరి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అన్నదానం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా విరజిల్లుతున్న ముత్యంపేట నీలగిరి పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలు అట్టహసంగా కొనసాగుతున్నాయి. కాగా శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు వేరు వేరుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న నాయకులను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యనారాయణ రెడ్డి కుమారుడు వాకిటి వినీత్ రెడ్డి సాయి సుధా దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరన్నారావు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : అర్హులైన పారిశుద్ధ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం రోజున స్థానిక మున్సిపల్ కార్యాలయంలోపారిశుద్ధ కార్మికులకు బట్టలు మరియు ఈ.ఎస్.ఐ కార్డుల పంపిణీ చేసినా అనంతరంమాట్లాడుతూ మే డే రోజు నిర్వహించవలసిన ఈ కార్యక్రమం, అనివార్య కారణాలవల్ల ఈరోజు నిర్వహిస్తున్నామని, మేడే అంటే కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న రోజు అని అన్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని, వారి పని విధానాన్ని మెరుగుపరుచుకొని, విధులు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్లాస్టిక్ కవర్లను, చెత్తను కొందరు పట్టణ ప్రజలు డ్రైనేజీలో, వ్యాపారులు రోడ్లపై వేస్తున్నారని దీనివల్ల పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బంది అవుతుందని వారు చేసే పని మనం కూడా చేస్తే వారి కష్టం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. మన పరిసర ప్రాంతాలను మనమే పరిశుభ్ర పరుచుకుంటూ చెత్తను డబ్బాలలో వేసి, మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. పెద్దపల్లి పట్టణంలో 25 కోట్ల 60 లక్షల రూపాయల అమృత్ 2 నిధులతో రెండు వాటర్ ట్యాంకులతో పాటు, పైప్ లైన్ల నిర్మాణం ద్వారా చివరి ప్రాంత ప్రజలకు ఈ నల్ల కనెక్షన్లు ఇచ్చే పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ మేనేజ్మెంట్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అర్హుల జాబితాలో పేరు ఉండి, ఇంటి స్థలం ఉన్న పారిశుద్ధ్య కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ ఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవొచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ పునరుద్ధరణ



ప్రజాపక్షం/ముత్తారం : విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన ట్రాన్స్కో ఏఈ ఎఈ సంతోష్ రెడ్డితో పాటు విద్యుత్తు సిబ్బందిని డిఈ ప్రభాకర్ తోపాటు స్థానికుల నుంచి మన్ననలు పొందారు. గురువారం రాత్రి గాలి వాన రావడంతో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలో గల వెంకటేశ్వర పల్లిలో భారీ వృక్షం కూలిపోవడంతో మూడు విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. అలాగే మినీ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ విరిగి పడడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గ్రామంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం తెలుసుకున్న ట్రాన్స్కో ఏఈ సంతోష్ రెడ్డి ఇక్కడి సమస్యను డీఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్తు అంతరాయం వినియోగదారులకు కలగకుండా వెంటనే పనులు చేపట్టాలని ఏఈ కి తెలపడంతో శనివారం ఉదయం విద్యుత్తు సిబ్బందితో కలిసి వెళ్లి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి విద్యుత్తు స్తంభాలు కూలి పడ్డ సమస్యను వెనువెంటనే సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# డంపు యార్డు సమస్య పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం

## చెత్త వాహనాలను అడ్డుకున్న వరసిద్ధి కాలనీ వాసులు




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: డంపు యార్డు హటావో.. కోతిరాంపూర్ బచావో నినాదంతో కరీంనగర్లోని స్థానిక వరసిద్ధి కాలనీ ప్రజలు, నాయకులు శనివారం రోడ్డెక్కి నిరసనత కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు వరసిద్ధి నగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి డంపు యార్డు వద్ద చెత్త తరలింపు వాహనాలను అడ్డుకున్నారు. వరసిద్ధి కాలనీ వాసులు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో డంపు యార్డు వద్ద నిత్యం మంటలు చెలరేగుతున్నాయని, దట్టమైన పొగత స్థానిక చుట్టుపక్కల ప్రజలు, కాలనీవాసులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. సరిగా ఊపిరి తీసుకోలేక అనేకమంది అస్వస్థతకు గురవుతున్నారని వాపోయారు. ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధులతో అనారోగ్యబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో పిల్లలు బయటికి వచ్చే పరిస్థితి లేదని, పొగతో లేని వ్యాధుల బారిన పిల్లలు పడితే వారి భవిష్యత్తు ఏమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపు యార్డు శాశ్వత పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం, అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణం చర్యలు తీసుకోకపోతే కోతిరాంపూర్ చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలు, వివిధ పార్టీల నేతలతో డంపు యార్డు సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి తగిన కార్యచరణతో ఆందోళన, పోరాట కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# రూ.30 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభం



ప్రజాపక్షం/గంగాధర :కరీంనగర్ ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధుల నుంచి గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో శనివారం రూ.30 లక్షల నిధులతో సిసి రోడ్డు , డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, మాజీ మండల అధ్యక్షుడు కోల అశోక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదాల భాస్కర్, జిల్లా చేనేత సెల కన్వీనర్ శ్రీపతి రాజేంద్ర ప్రసాద్, వొద్నాల రాజు, గాలిపెల్లి శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, దయ్యాల ప్రణయ్, బూత్ అధ్యక్షుడు కడపల తిరుపతి, ముదం అనిల్, బొమ్మెన చంద్రశేఖర్, మహేష్, నరేష్, శ్రీనివాస్, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

# మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

## ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం రోజున పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల ఆఫీసర్లతో వారి వారి వార్డు ల యొక్క స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డులో మంచినీటి సమస్య, శానిటేషన్, మరియు అభివృద్ధి పనులను మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా వారి విధులు నిర్వర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అనేక సంక్షేమ పథకాల సర్వే సక్రమంగా పూర్తి చేసి నిరుపేదలైనటువంటి ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని, అలాగే వేసవికాలం దృష్ట్యా ప్రతి ఇంటికి నల్ల నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి టియుఎఫ్ఐడిసి ద్వారా 30 కోట్ల రూపాయల నిధులను తీసుకురావడం జరిగిందని, ప్రతి వార్డులో సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణం, అమృత్ 2 ద్వారా 25 కోట్ల రూపాయలతో నూతనంగా మంచి నీటి 70 కెఎల్ సామర్థ్యం గల మూడు ట్యాంకులను నిర్మించడం, అన్నివార్డుల్లో పైపు లైన్ల నిర్మాణం, అలాగే డిఎంఎఫ్టి నిధులు 3.03 కోట్ల రూపాయలతో చందపల్లి,రాంపల్లి వద్ద డబల్ బెడ్ రూంల వద్ద అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి వార్డు ఆఫీసర్ మీయొక్క వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కమిషనర్ దృష్టికి తీసుకవచ్చి సమస్య పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మా ర్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వార్డు ఆఫీసర్లు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విప్ అడ్లూరికి జెఎసి నాయకులు వినతి పత్రం అందజేత



ప్రజాపక్షం / ధర్మపురి : ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను టిజిఈ జెఎసి నేతలు శనివారం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, ప్రయోజనాలకు సంబంధించి 57అంశాలతో కూడిన వినతి పత్రాన్ని విప్కు అందజేశారు. ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు, తహశీల్దార్ కృష్ణ చైతన్య, కో చైర్మన్లు వకీల్, మచ్చ శంకర్, చంద్రయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సర అడ్మిషన్ దరఖాస్తులకు ఆహ్వానం



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో దర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్లో మొదటి సంవత్సర ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మీడియం) కోర్సులకు 202526 విద్యా సంవత్సరానికి ఎస్ఎస్సి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయి. ఎలాంటి ఫీజు లేకుండా ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఎంఈఓ హరిప్రసాద్,పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ ప్రకటన ద్వారా ప్రథమ సంవత్సరంలో MPC, Bi.PC, MEC, CEC గ్రూపులలో ప్రతి గ్రూపుకు 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రథమ దశ ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణ ఈనెల 5 తేదీ నుండి మే 20 తేదీ వరకు జరగనుంది. మరిన్ని వివరాల కోసం మోడల్ స్కూల్ అధికారిక వెబ్ సైట్ http://183.82.97.97/mstg ను సంప్రదించాలని ఆదర్శ పాఠశాలప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అదుపు తప్పిన కారు తప్పిన పెను ప్రమాదం

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి నుండి ముత్తారం మండల కేంద్రం వైపు వస్తున్న కారు అదుపు తప్పి రోడ్డు దిగి కాళీ ప్రదేశంలోకి దూసుకెళ్లింది. గ్రామస్తులు బాధితులు అందించిన వివరాల ప్రకారం పెద్దపల్లి నుండి ముత్తారం వైపు వెళ్తున్న ఎపి28డిఆర్7833 నెంబర్ గల కారు ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయ పరిధిలోగల శాల గుండ్లపల్లి వద్ద అదుపుతప్పి రోడ్డు దిగి కాని ప్రదేశంలోకి పోయిందని తెలిపారు.కాక డ్రైవర్ కి ఎలాంటి ప్రమాదం జరగకపోగా కారు అదుపుతప్పి రోడ్డు దిగి కాళీ ప్రదేశంలోకి పోయిన సంఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## భూ భారతిలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక..

**ప్రజాపక్షం/కుంటాల:**భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద కుంటాల మండల ఎంపికైనటు తహాశీల్దార్ కమల్ సింగ్ తెలిపారు.ఈ నెల 5 నుండి 12 వరకు అన్ని గ్రామాల్లో భూ భారతి సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.గ్రామాల్లో దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న భూ సమస్యలు పరిష్కరించు కోవాలని తెలిపారు.మండలంలోని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లపై బిజెపి నాయకుల ఫిర్యాదు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎంపిక చేయబడిన ఇందిరమ్మ కమిటీలు,లబ్ధిదారుల యొక్క ఎంపికపై ఎంపిడిఒ ఫిర్యాదు నిరుపేద అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు దక్కాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు రాజ్యాంగంలోని 73,74 వ అధికరణలకు,పంచాయతీరాజ్ చట్టం యొక్క నియమ నిబంధనలను పట్టించుకోకుండా రాజ్యాంగ విలువలను విస్మరిస్తూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సంయుక్తంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీని పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండానే కమిటీని తయారు చేయడం జరిగింది.అదేవిధంగా రాజ్యాంగం 73.74వ సవరణ ఆధారంగా గ్రామపంచాయతీ సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేయవలసి ఉండగా సెలక్షన్ విరుద్ధంగా చేస్తున్నారని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బొడికే సాయన్న,చిన్నారావు,మెండె శ్రీధర్,మాజీ ఎంపిటిసి జై సాగర్ రావు,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ భూమేష్, సునీల్, శ్రీకాంత్ గౌడ్,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :**లోకేశ్వరం మండలంలోని భగత్ సింగ్ చౌరస్తాలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాయన్న జాయింట్ కన్వీనర్ సుమన్ మండల నాయకులు మెండే శ్రీధర్,చిన్నరావు లు మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. జనా భా లెక్కలు కులగణన నిర్ణయం తీసుకోవ డం చరిత్రాత్మకమని తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జై నగర్ రావు నా యకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## కోటార్మూర్ గ్రామం విడిసి బహిష్కరణ చేయదు.. ప్రోత్సహించదు..

### విడిసి సభ్యుల వెల్లడి



**ప్రజాపక్షం/ఆర్మూర్ :**కోటార్మూర్ గ్రామాభివృద్ధి కమిటి గంగపుత్ర సంఘం సభ్యులను బహిష్కరించినట్టు వస్తున్న వార్తలు అవాస్తవమని కోటార్మూర్ గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు శనివారం గ్రామాభివృద్ధి కమిటి భవనంలో కోశాధికారి మామిడి ఏలియారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆ ర్మూర్ మునిసిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో మాట్లాడారు. కోటార్మూర్ గ్రామాభివృద్ధి క మిటి ఎవరిని బహిష్కరణ చేయలేదు. తమ విడిసి ఇప్పటికి ఎప్పటికి బహిష్కరణ చేయదు, ప్రోత్సహించదు, పూర్తిగా వ్యతిరేకమని, ఇటువంటి వాటికి దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. బహిష్కరణపై వచ్చిన వార్తలను ఖండిస్తున్నామన్నారు. గంగపుత్ర సంఘం వారు వారికి వారే విడిసి నుంచి బయట ఉన్నారని, దాన్ని రాద్ధాంతం చేసి గ్రామాభివృద్ధి కమిటిని అభాసుపాలు చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు. బావి అడుగు సర్వే నెంబరు 227 కోటార్మూర్ ఆరవ వార్డులో భూ కబ్జా అని వస్తున్న వార్తలు కూడా అవాస్తవమేనని స్వర్గీయ పొద్దుటూరు రవిందర్‌రెడ్డికి సంబంధించిన భూమిని వారు లేని సమయంలో ఆ భూమి కోసం రాద్ధాంతం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆ సర్వే నెంబర్లో ఎలాంటి కబ్జాకు గురికాలేదని వారు కొట్టిపారేశారు. కార్యక్రమంలో విడిసి అద్యక్షుడు డిష్ గంగాధర్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, విడిసి సభ్యులు అచ్యుత్, పెద్ద నారాయణ, గైని గంగాధర్, లింబాగౌడ్, నాగరాములు, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం మానవ విజ్ఞాన సంపదకు నిలయం

**ప్రజాపక్షం/తిర్యాణి :**గ్రంథాలయం మానవ విజ్ఞాన సంపదకు నిలయమని ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్ పేర్కొన్నారు. శనివారం తిర్యాణి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ భవనంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ఎఎస్‌పి చిత్తరంజన్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక యువతీయువకుల చేతుల మీదుగా ఆయన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎస్‌పి డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పాత పోలీస్ స్టేషన్ భవనానికి మరమ్మతులు చేపట్టి ఫర్నిచర్, పుస్తకాలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేసి గ్రంథాలయంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం అవసరమైన పుస్తకాలు, వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, నైతికత, ప్రేరణాత్మక రచనలు అందుబాటులో ఉంచబడ్డాయని, ఆదివాసీ విద్యార్థులు, యువత ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగ అవకాశాల్లో మెరుగుపడాలనే సదుద్దేశంతో పాత పోలీస్ స్టేషన్‌ను గ్రంథాలయంగా మార్చడం జరిగిందని అన్నారు. పుస్తకాలను ప్రేమిస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతామని, పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ గ్రంథాలయం ఏర్పాటులో కృషి చేసిన సిఐ బుద్దె స్వామి, ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బందిని, స్థానికులను ఎఎస్‌పి అభినందించారు. అనంతరం సిఐ బుద్దె స్వామి, ఎస్ఐ శ్రీకాంత్‌లు మాట్లాడుతూ, తిర్యాణిలో యువతను మార్గనిర్దేశం చేయాలంటే చదువే ప్రధాన మార్గమని, ఈ లైబ్రరీ ఒక శాంతి సందేశంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వాహనాలను అనుమతించాలని వినతి



**ప్రజాపక్షం/ జన్నారం :**ముంబయి నుండి నిర్మల్ మీదుగా ఖానాపూర్ వరకు ఉన్న జాతీయ రహదారిని కడెం, జన్నారం, దండేపల్లి మీదుగా లక్షెట్టిపేట వరకు పొడిగించాలని ఆదిలాబాద్ ఎంపి గొడెం నగేష్‌ను జన్నారం మండల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. అలాగే, జన్నారం మీదుగా భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలని, జన్నారం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదిలాబాద్ ఎంపి గెడం నగేష్, ఖానాపూర్ ఎంఎల్‌ఎ బొజ్జు పటేల్‌లను కలిసి జన్నారం మండలానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల మంజూరు కోసం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, కో కన్వీనర్ కోడూరి చంద్రయ్య, బిసి సంఘం అధ్యక్షులు గూడ అశోక్, పెరక సంఘం అధ్యక్షులు ఎంబడి సత్తన్న, శ్రీనివాస్ రావు, ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు షబ్బీర్ పాషా, మైనారిటీ నాయకులు షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/తాండూర్ :**తాండూరు మండల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రేచిని గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ సుబ్బ దత్తుమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకుంటే పూర్తి మద్దతు ధర లభిస్తుందని, రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి. ఈసా, మాజీ ఎంపిపి సిరంగి శంకర్, సాలిగామ బానయ్య, మాజీ ఎంపిటిసి మొగిలి శంకర్, ఎఇఒ ధనలక్ష్మి, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు పుల్గం తిరుపతి, కేశెట్టి సంతోష్, దేవరకొండ రాజయ్య, మాసాడి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు షేక్ అహ్మద్, భాస్కర్ గౌడ్, సహకార సంఘం సీఈఓ శ్రీనివాస్, సిబ్బంది అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఇఒ వాసాల ప్రభాకర్




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం జడ్‌పిఎస్‌ఎస్ చింతగూడ పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ కాగజ్‌నగర్ మండలంలో 10 ఉన్నత పాటశాలల్లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు తరగతులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వేసవి సెలవులు వృధా కాకుండా విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఈ శిబిరాలు ఉపయోగపతాయని అన్నారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకు ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు క్యాంపు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కుసుమ సుధాకర్, కరాటే మాస్టర్ దేవయ్య, ఉపాధ్యాయులు బదుగు శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల బిజెపిలో లుకలుకలు..

### ..అధ్యక్షుడి నియామకంతో బయటపడ్డ విభేదాలు..

**ప్రజాపక్షం/కంటాల:**కుంటాల మండల బిజెపి నూతన అధ్యక్షుడి నియామకం పార్టీలో కాక రేపింది.కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్న క్రియాశీల పార్టీ శ్రేణులను సంప్రదించకుండా ఏకపక్షంగా పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలను కట్టబెట్టడంపై విభేదాలు ఒక్క సారిగా భగ్గుమన్నాయి.పార్టీలో కొత్తగా చేరిన వారికి కీలక పదవులు అప్పజెప్పడం పట్ల సీనియర్లు అధిష్టానం తీరుపై భగ్గుమంటున్నారు.ఈ నేపథ్యంలో పార్టీని వదిలేందుకు పలువురు సిద్ధపడుతుండగా మరికొందరు తమ పార్టీ పదవులకు రాజీనామా చేయడం కలకలం రేపుతుంది.ఎమ్మెల్యే రామారావు పటేల్ తీరుపై స్వంత పార్టీలోనే అసమ్మతి సెగలు నివ్వురు గప్పిననిప్పులా విభేదాలు పొడసుపుతున్నాయి.దీంతో కుంటాల బిజెపిలో లుకలుకలు తారస్థాయికి చేరుకున్నాయి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కుంటాల మండలం బిజెపి నూతన అధ్యక్షుడి నియామకం,ఎటువైపు దారితీస్తుందని పార్టీ క్యాడర్ లో ఆందోళన నెలకొంది.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగడం అభినందనీయమని రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయిలో నిర్మల్ కు చెందిన భూపాల్ రెడ్డి లక్ష్మి ల కూతురు నైనా రెడ్డిని శనివారం క్యాంపు కార్యాలయంలో శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నైనా రెడ్డి రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి నిర్మల్ జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కేంద్ర మంత్రుల పర్యటన కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు

.. జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లాలో ఈనెల 5న కేంద్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్‌పి పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్‌లతో కలిసి కేంద్ర మంత్రుల పర్యటన ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, తహసీల్దార్లు, సమండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 వరుసల జాతీయ రహదారి 363ను ఈనెల 5న కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, ఇతర కేంద్ర మంత్రులతో కలిసి ప్రారంభిస్తారని, ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో హెలిపాడ్, బహిరంగ సభ సంబంధిత పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర మంత్రుల పర్యటనలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులు కేటాయించిన అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్ రద్దీ లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికే ఇందిరమ్మ ఇల్లు దక్కాలి..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయమై మండలంలోని ప్రతి గ్రామపంచాయతీకి కొన్ని ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారుచేసి పంపి అర్హులను ఒకటికి రెండుసార్లు అధికారులు వెరిఫై చేసి మంజూరు చేసిన అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు దక్కడం లేదని శనివారం లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్,విలేకరులతో మాట్లాడుతూ ఆరోపించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్ణయం కమిటీలదే పెత్తనం చెలాయిస్తూ అర్హులైన వారికి కాకుండా ప్రభుత్వ అనుయాయులకే కట్టబెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వంలోని నాయకులు అధికారులు అర్హులకు కేటాయించి ఆదుకోవాలని విన్నవించారు.లేనియెడల ఆందోళనలు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని అన్నారు. ఆయన తోపాటు లైవ్ మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు త్వరితగతిన పూర్తి చేయాలి..



**ప్రజాపక్షం/కుంటాల :** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారును ఆదేశించారు.శనివారం విట్టాపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.ప్రభుత్వం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా,55 ఇండ్లు మంజూరు కాగా 23 మంది ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని అధికారులు తెలిపారు.మిగితా లబ్ధిదారులు కూడా సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్ణిత గడువులోపు,నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో పనులు పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన హౌసింగ్ యాప్‌లో పొందపరి చే విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అబ్దుల్ రహీం,ఏపివో గట్టుపల్లి నవీన్,ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి సారిక,లబ్ధిదారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విజయవంతనికి అందరు సహకరించండి..

టియంయు రీజనల్ కార్యదర్శి ఆర్.గంగాధర్..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్‌లో ఈ నెల 7తేదీ నుండి జరిగే ఆర్టీసీ సమ్మె విజయవంతనికి సంస్థలో పని చేస్తున్నా కార్మికులందరు సహకరించి సమ్మె విజయవంతానికి కృషి చేయలని టీఎంయూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రీజినల్ కార్యదర్శి ఆర్.గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్టీసీ కార్మికులు ఏదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించటంలో యాజమాన్యం మెండివైఖరి కార్మికలపై అధిక పని భారం,అత్యవసర పరిస్థితులోను సెలవు ఇవ్వకపోవటం,మహాలక్ష్మి పథకం వల్ల చేయని తప్పులకు సైతం అధికార వెదింపులు,కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కు మ్యానిపెస్టోలో హామిలను నేరవేర్చపోవటం రెండు,వేతన సవరణలు పెండింగ్ పెట్టటం,ముఖ్యముగ కార్మికులపై అధికార్ల వేదింపు చర్యలు వంటి వాటికి నిరసనగానే సమ్మ చేపట్టవల్సి వసుందని పేర్కొన్నారు.

## 'ఆస్పిరేషనల్ బ్లాక్'లో మౌలిక వసతుల కల్పనకు కృషి

జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లాలోని తిర్యాణి ఆస్పిరేషన్ బ్లాక్‌లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టరేట్ సమావేశ మందిరంలో తిర్యాణి ఆస్పిరేషన్ బ్లాక్‌లో 38 అంశాలపై జిల్లా శిశు సంక్షేమ, వైద్య, విద్య, పశుసంవర్ధక, వ్యవసాయ, టి ఫైబర్, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత 2 సంవత్సరాల నుంచి తిర్యాణి ఆస్పిరేషన్ బ్లాక్‌లో కేంద్ర ప్రబుత్వం ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా 38 అంశాలపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షస్త్రమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, పలు శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చెందోలి, చిల్వకోడూరు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం రోజు ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండ సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం తూకం వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలని,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

## అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 16 తుది గడువు

జిల్లా విద్యాధికారి పి.రామారావు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పదోతరగతి పరీక్షలో తప్పిన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని,విద్యార్థులు మే నెల 16వ తేదీలోపు పరీక్ష రుసుం చెల్లించాలని జిల్లా విద్యాధికారి పి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.రుసుములను ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలి.రూ.50 అలస్య రుసుంతో సబ్జెక్టు పరీక్ష జరిగే ముందు రెండు రోజుల వరకు చెల్లించవచ్చు.మార్కుల పునః లెక్కింపునకు ఒక్కో సబ్జెక్టుకు రూ.500 చొప్పున బ్యాంకు చలానా తీసి .. ఫారమ్ పూర్తి చేసి దాన్ని మే నెల 15వ తేదీలోపు హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల విభాగానికి పోస్టు ద్వారా నేరుగా పంపాల్సి ఉంటుంది.పునఃపరిశీలన,జవాబు పత్రాల నకలు కొసం ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చెల్లించాలి.పూర్తి చేసిన దరఖాస్తులను ప్రధానోపాధ్యాయులతో ధ్రువీకరించి జిల్లా డిఇఒకార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సమర్పించాలని,అందుకు మే 15వ తేదీ తుదిగడువని ఆయన తెలిపారు.

## రిమ్స్‌లో లిఫ్టులు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ (అదిలాబాద్) :** అదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్స్ లో మూడంతస్తుల భవనం ఎక్కడానికి అనేక మంది ఇబ్బంది పడుతున్న పేషెంట్లను దృష్టిలో పెట్టుకొని వెంటనే లిఫ్టులు మరమ్మతులు చేయాలని లేనిడలా రిమ్స్ ఆస్పత్రి ముందు సిపిఐ పార్టీ ధర్నాకు దిగుతాయని శనివారం రోజు డైరెక్టర్ కు తెలియజేయడంత్వరలోనే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించడం జరిగిందని వెంటనే జిల్లా కలెక్టర్ చర్య తీసుకొని మరమ్మతులు చేయించి పేషెంట్లలకు వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ములుగు ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రిన్సిపల్ జడ్జిని కలిసిన మెట్‌పల్లి బార్ అసోసియేషన్...

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** మెట్ పల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గం శనివారం జగిత్యాల జిల్లా, కోర్టు ప్రధాన న్యాయమూర్తి సి. రత్న ప్రభావతి ని మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. కొత్తగా ఎన్నికైన మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. మెట్ పల్లి కోర్టుకి సంబందించిన ఎలాంటి పనులు అయినా త్వరితగతినా చేసిపెడతానని హామీ ఇచ్చారు. త్వరలో నే మెట్ పల్లి కోర్టుని విజిట్ చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్మి గజేల్లి రామ్ దాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, స్పోర్ట్స్ కార్యదర్మి మేడి చెల్మల సుమలత, లేడి రిప్రెజెంటీటివ్ ఆకుల మానస, కార్యవర్గం సభ్యులు అలాల సత్య నారాయణ, కట్టా నర్సాగౌడ్, మన్నె గంగాధర్, గురిజెల గోపి, గజబీంకర్ వెంకటేష్, బర్ల సంతోష్ , తదితరులు పాల్గోన్నారు.

## ఎంఎల్‌ఏను కలిసిన తహసీల్దార్

**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల తహసీల్దార్ వహీదుద్దిన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వెంట ఆర్ఐ వెంకటేశం లు ఉన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాల పరిశీలన



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను అంతర్గాం మండల తహసీల్దారు, గ్రామ ప్రత్యేకాధికారి తూము రవీందర్ పటేల్ శనివారం పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. ఈ పరిశీలనలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొర్రె చందు, కేసరి విజయ, పంచాయతీ కార్యదర్శి ఎస్.కమల, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి హయాంలో అభివృద్ధి శూన్యం



**ప్రజాపక్షం/తొర్రూరు :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హయాంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్‌తో కలిసి సోమ రాజశేఖర్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మాజీ మంత్రి దయాకర్‌రావు తొర్రూరు పట్టణంలో ఏ ఒక్క ప్రభుత్వ భవనాలను నిర్మించలేదని, అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే చేసి వదిలేశారని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో నిధులు కెటాయించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేని నాయకులు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, మంగళపల్లి రాంచంద్రయ్య, జినుగ సురేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, అలువాల సోమయ్య, ముద్దసాని సురేశ్, బసనబొయిన రాజేశ్, మహేశ్, చిదిరాల రవి, ధరావత్ దేవేందర్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల సాయం



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుర్రం వెకన్న కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్, నాయకులు 50కిలోల బియ్యంతోపాటు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇప్పల తండాకు చెందిన దారావత్ బాలుకు ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆధ్వర్యంలో సిఎం సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్బంగా బుడిగె సతీస్ మాట్లాడుతూ ఆపదలో పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుంటామని, పేదలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లి సారయ్య, కారింగుల శ్రీను, జున్నూరి వెంకన్న, ధోనికెల కుమారస్వామి, మేరెడ్డి సుమన్, మడిపెద్ది మొగిలి, ధారావత్ కిరియా, ధారావత్ బాలు, పూణే పెద్ద వీరస్వామి, దొనికల శ్రీనివాస్, గుర్రం ప్రభాకర్ గౌడ తదితరుల పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు మండలం ప్రేమ్‌నగర్ గ్రామానికి చెందిన నద్దునూరి సుదర్శన్ సువర్ణల కుమార్తె చిరంజీవి తేజస్విని నూతన వస్త్ర పుష్పాలంకరణ శనివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వంగ రవియాదవ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, బిసి సెల్ మండలాధ్యక్షుడు ఓం ప్రకాష్, ములుగు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోడ సతీష్, గుగ్గిళ్ళ సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాద విషయంలో ఎస్ఐ జోక్యం



**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:** భూ తగాద విషయంలో ఎస్ఐ తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నారని భూ బాధితులు దేదావత్ సుగుణ ఎస్పిని తన కుటుంబ సభ్యులతో కలిసి ఎస్ఐపి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2024లో ములుగు జిపి పరిధిలో సర్వే నెంబర్ 1184/ఏ లో 667 చదరపు గజాల భూమిని పైడిమల్ల రాజమ్మ, పొగాకుల మల్లికాంబ వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం ములుగు జిపిలో గత సంవత్సరం ఆగష్టులో అనుమతులు పొంది గత నెల 29వ తేదీన ఇంటి పనులు ప్రారంభిస్తుండగా చిన్న గుంటూరుపల్లి గ్రామానికి చెందిన ముక్కు సుబ్బారెడ్డి, దొడ్డ వెంకటనర్సమ్మ, దొడ్డ అంకిరెడ్డి, ములుగుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొత్తపల్లి పోశాలు, డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన దొడ్డి మధుసూదన్, దొడ్డి శ్రీవాణిలు వచ్చి కులం పేరుతో దూషించారని అన్నారు. ఈ విషయమై ములుగు పోలీస్ స్టేషన్‌లో అదే రోజు ఎస్ఐ రామకృష్ణకు ఫిర్యాదు చేశామని తెలిపారు. గత నెల 30వ తేదీన భూమిలో ముగ్గు పోసుకుంటున్న సమయంలో పైన పేర్కొన్న వ్యక్తులు వచ్చి అడ్డుకున్నారని తెలిపారు. తాము ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా ఎస్ఐ తమను దబాయించి భూమి వారికే వదిలివేయాలని హెచ్చరించారని తెలిపారు. ఈ నెల 1వ తేదీన వారు ఇచ్చిన తప్పుడు రిపోర్టును తీసుకొని తనతో పాటు అజ్మీరా రాకేష్, నాగపూరి హరినాథ్, బొమ్మగాని ప్రభాకర్‌పై ఎలాంటి సమాచారం లేకుండా అన్యాయం ఎస్ఐ తప్పుడు కేసు నమోదు చేశారని సుగుణ పేర్కొన్నారు. తాము ఈ విషయాన్ని ఎస్ఐని అడిగితే కేసు నమోదు చేయలేదని చెప్పాడని, కానీ, తమపై క్రైమ్ నెంబర్ 169/2025 కేసు నమోదై ఉన్నట్లుగా సమాచారం లభించిందని అన్నారు. భూమి విషయంలో అక్రమ కేసు విషయంలో విచారణ జరిపి న్యాయం చేయాలని ఎస్పికి ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనిపై ఎస్పి విచారణ జరిపిస్తారని హామీ ఇచ్చినట్లు బాధితురాలు పేర్కొన్నారు.

## తొర్రూరు టు రాజధానికి ఎసి బస్సు ప్రారంభం



**ప్రజాపక్షం/తొర్రూరు :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తొర్రూరు నుంచి వెళ్లేందుకు రెండు ఏసీ బస్సులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో కలిసి నూతన ఏసీ బస్సుల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి టిక్కెట్ కొనుగోలు చేసి ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. హైటెక్ హంగులతో ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన ఏసీ రాజధాని బస్సులను ప్రయాణికులు వినియోగించుకోవాలని అన్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం సురక్షితమైన వేగవంతమైన ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రయాణికులు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం డిపో మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ తొర్రూరు డిపో నుంచి రెండు ఏసీ రాజధాని బస్సులు తొర్రూరు నుంచి వయా మోత్కూర్ ఉప్పల్ వరకు నడుపుతున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రయాణికులు ఏసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకొని డిపో అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.విజయ్ కుమార్,రజిత,మల్లికార్జున్, కుమార్, పి.మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కారు నిర్లక్ష్యంతో రైతులకు తీరని నష్టం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** సర్కారు నిర్లక్ష్యంతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఎకరాకు 50 వేలు నష్ట పరిహారం అందించాలని మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధూకర్ డిమాండ్ చేసారు. శనివారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చారు. పుట్టెడు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో చేజారిపోతే ఎంత భాద ఉంటుందో పాలకులు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతీ ఏటా అకాల వర్షాలు కురుస్తాయని దీనిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితుల్లో నిర్లక్ష్యం తగదని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని రోజుల తరబడి తూకం చేయక పోవడంతో భారీ నష్టం జరిగిందని ఇది పూర్తి నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని రైసుమిల్లులకు తరలిస్తే దించుకోవడం లేదని రైతులు అవేదన చెందడం కనిపించడం లేదా అన్నారు. రైతులను ఆదుకునే ఆలోచన ఉంటే శ్రీపాద ట్రస్టు ద్వారా నష్టపోయిన ప్రతి రైతులకు 10వేల చొప్పున అందించాలని డిమాండ్ చేసారు. తండ్రి ఆశయాలంటూ మాట్లాడే మంత్రి ఆ ఆశయాలేంటో తెలపాలని అన్నారు. పిఏసిఎస్ చైర్మెన్ రైతు బిడ్డగా ఎందుకు ఆలోచించడం లేదని కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోకుండా కమీషన్ల కోసం కనీస సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు గీతా బాయి,నాయకులు ఆన్కారి ప్రకాష్, అలీం ఖాన్, పోత వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. వరంగల్ మండి బజార్ క్లాత్ అసోసియేషన్ మర్చంట్ యాజమాన్ల పక్షాన సిఐటియూ ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అధ్యక్షులు ఎంఏ రహీంకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహబూబ్ పాషాలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక హక్కులను హరించి వేస్తుందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా ముందుకు తీసుకొచ్చి యజమాన్లకు పెట్టుబడుదారులకు అనుకూలగా చట్టాలను తయారు చేసే విధానం కొనసాగుతుంది. కార్మిక వర్గం ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలను చేసి హక్కులను సాధించుకుంటే వాటిని తుంగలో తొక్కి కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టేస్తుంని అన్నారు. మండిబజార్ ప్రాంతంలో వివిధ షాపులలో పనిచేస్తున్న కార్మికులు అతి తక్కువ వేతనాలు తీసుకొని పనిచేస్తున్నారు. బోనస్, ఈఎస్ఐ, పిఎఫ్ పని భద్రత 12 పని రకరకాల ఇబ్బందులతో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని 8గంటల పని దినాలను అమలు చేయాలని, మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుంది, కావున యజమాన్యాలు సహకరించాలని, మే 20న జరిగే సమ్మెకు మండి బజార్‌లో ఉన్న కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘురాం, కార్యదర్శి ఎండి జాకీర్, ఉపాధ్యక్షుడు ఎండి ఎజికల్, ట్రెజరర్ ఎండి మాస్, ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో దొంగల హల్‌చల్

**ప్రజాపక్షం/ఖానాపురం:** ఖానాపురంలో దొంగలు పద్ద సంఘటనల మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గంద్రాతి వీరభద్రం కుమారుడు శ్రీనివాస్ ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు పడి ఇంట్లోని 20 తులాల బంగారు, కిలోన్నర వెండి దొంగలించారు. బాధితుడు మూడు రోజుల క్రితం తిరుమల దర్శనానికి వెళ్ళడంతో ఇంట్లో ఎవరు లేరని తెలిసి దొంగలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని, శనివారం ఉదయం దొంగతనం జరిగిన సంఘటన స్థలానికి బాధితుని సోదరి గుర్తించి సమాచారం సోదరుడికి అందించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విపత్కర పరిస్థితుల్లో విమర్శలా

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** విపత్కర పరిస్థితుల్లో విమర్శలు సరికాదని గత ప్రభుత్వ హయాంలో వందల ఎకరాల్లో నష్టపోయిన పంటలకు ఎంతవరకు నష్టపరిహారం అందించరో తెలపాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపిపి రాణీ బాయి, వామన్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఎర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమంది రైతులకు పంట నష్ట పరిహారం అందించిందని ప్రశ్నించారు.అకాల వార్షానికి పంట నష్టపోయిన విషయం వాస్తవమే అయినా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి నష్ట నివారణ చర్యలకు కృషి చేస్తున్నారని ఆయనపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు.ఆపత్కాల పరిస్థితుల్లో రైతులను ఆదుకునే దిశగా సలహాలు సూచనలు చేయాలి కాని రాజకీయం చేయడం సమంజసం కాదని బిజేపీ బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.రైతులను ఆదుకునేలా మంత్రి అధికారులను ఆదేశించి చర్యలు చేపట్టారని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను ఎలా ఆదుకోవాలో ఆలోచించాలని అన్నారు.గతంలో రైతుల వద్ద నుండి తకంలో కోతలు విదించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని కమీషన్లు తీసుకునే మనస్తత్వం తమది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మాజీ ఎఇపటీసి ఆకుతోట సుదాకర్, కోట సమ్మయ్య పాల్గొన్నారు.